**ఈ మధ్య ...న్న చూస్తుంటే నాకే ఆశ్చర్యంగా ఉంది! పిచ్చివాళ్ళే తమని చూసి తాము ఆశ్చర్య పోతారని మీరనుకొంటారేమో!**

నేను వ్రాయబోయే విషయాలు చదివాక మీకే తెలుస్తుంది నేను మంచి దాన్నో.... పిచ్చిదాన్నో.... గొప్పదాన్నో....

ఈ వీధి చివర పెద్ద పచ్చమేడ లేదూ? డిస్ట్రిక్ట్ జడ్జిగారిది. వాళ్ళ అబ్బాయి మధు వాళ్ళ ఔట్‌హౌసులో వుంటున్న వంటావిడ కూతురు పద్మని గాఢంగా ప్రేమించేశాడు.

బాపూ బొమ్మలా పొడుగ్గా.... బంగారం ముద్దలా పచ్చగా.... గులాబీ పువ్వులా సున్నితంగా వుంటుంది పద్మ. ఈ పీధంతకీ అందగత్తె పద్మేనని అనుకొనే దాన్ని. పద్మని తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకోనని భీష్మించు కూర్చున్నాడు మధు.

నయానా.... భయానా.... గట్టిగా.... మెల్లగా.... ఎన్నో విధాల కొడుక్కి నచ్చ చెప్పి చూశారు జడ్జిగారు. ఆ పద్మని వద్దురా నీకు మరో మంచి సంబంధం చూశానని.... ఊహూ! వింటేనా!

ఒకరోజు జడ్జిగారు నన్ను తీ... తన కొడుకు ముందర ఉంచారు. ... వెయ్యకుండా రెండు నిముషాలు నావైపు చూశాడు. తర్వాత కళ్ళు మెరుస్తుండగా అన్నాడు.

"సరే నాన్నా మీ ఇష్టమే కానీండి."

ఆశ్చర్యపోయాను.

ఆ రోజు తెలిసింది బంగారబొమ్మలాంటి పద్మకన్నా నేనే అందంగా ఉంటానని!

సరే పదిరోజుల క్రిందట ఏమయిందీ! ఈ వీధిలోనే మూడో ఇంటి వెంకటింటిలో కమల లేదూ! పాపం రోజూ తనకి ఇంటిల్లిపాది చేత తిట్లూ చివాట్లే!

"ముదనష్టపు దానా గుండెల మీద కుంపట్లా కూర్చున్నావు కదే?"

"రోజల్లా పోతులా మెక్కి కూర్చోక పోతే ఏదైనా పని చేసుకోకూడదూ?"

"ఎప్పుడు పెళ్ళవుతుందో.... ఈ శని ఎప్పుడొదుల్తుందో!"

సవతల్లి తిట్లు పడలేక ఒకరోజు రాత్రి ఎక్కడెక్కడో తిరిగింది. తెల్లారగానే నన్ను వెంటబెట్టుకుని ఇంటికి తీసుకెళ్ళింది.

"ముష్టిదానా...." అంటూ తిట్లు ప్రారంభించబోయిన సవతల్లి నోరు టక్కున మూతపడింది, తనతోబాటున్న నన్ను చూడగానే! మొహంలో కోపమంతా పోయి ప్రేమ పొంగిపొర్లి వచ్చేసింది.

"నా తల్లే.... నా బంగారే.... మంచి నీళ్ళు కావాలమ్మా? కాఫీ కావాలమ్మా?" అంటూ లోద్దీ ఆప్యాయత కురిపించేసింది.

గర్వంతో పొంగిపోయాను. గయ్యాళి గంగమ్మల్ని కూడా పతీసక్కుబాయిల్లా మార్చగలిగినందుకు! అంతవరకు నాకే తెలియదు నాలో అంత శక్తుందని.

అంతెందుకు.... మొన్నటికి మొన్న!!

ఎదురింటి పేరి కొట్లో సుబ్బారావు లేదూ?

అతను ఎమ్మే.... ఎంకాం పాసయ్యాడు. అతని సర్టిఫికెట్లున్న ఫైలు ఆ నెల్ల గర్భిణిలా ఉబ్బెత్తుగా ఉంటుంది అయితే మాత్రమేం లాభం!

ఎన్ని ఆఫీసు గుమ్మాలెక్కి దిగాడో! ఎందరి కాళ్ళు పట్టుకున్నాడో! ప్చ్! లాభం లేకపోయింది.

ఓహో! పచ్చమేడ భాగోతం.. వెంకటింటి భాగోతం తెలిసి నట్లుంది. ఓ రోజు నన్ను వెంటపెట్టుకుని వెళ్ళి ఓ ఆఫీసు గుమ్మం ఎక్కాడు.

సుబ్బారావుతో పాటు లోపలికడుగు పెట్టిన నన్ను చూడగానే ఆఫీసరుగారి పెదవులమీద చిరునవ్వు మెరిసింది.

## ఇంటింటి భాగోతం




నావైపు ఆనందంగా చూశారు. చూసి ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు.

అలా దగ్గరకు తీసుకున్న వెంటనే సుబ్బారావు వెంటపెట్టు కొచ్చిన ఫైలు సరిగ్గా చూడకుండానే అపాయింటుమెంట్ ఆర్డరిచ్చేశారు.

ఉబ్బిపోయాను! నేను వెంటున్నందుకే సుబ్బారావు విజ్ఞానపు విలువ పెరిగినందుకు.

అన్నట్లు మా వీధిలోని ఇంటింటి భాగోతం చెపుతూ నా పేరు చెప్పడం మర్చిపోయాను కదూ?

నా పేరు లక్ష్మీదేవి!